పాతపట్నంలో అఖండ ఐక్యత ర్యాలీ

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం/కొత్తూరు: పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా యూనిటీ మార్చ్‌ను స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో ఘనంగా అఖండ ఐక్యత నిర్వహించారు. శ్రీ నీలమణి దుర్గమ్మ వారు ఆలయం నుండి కే.ఎస్.ఎం ప్లాజా వరకు భారీ ర్యాలీ సాగింది. ఈ కార్యక్రమంలో ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు పాతపట్నం నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన ఎన్డీఏ కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, మహిళా నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఐక్యతకు సంకేతంగా నినాదాలు చేశారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు సిరి పురం తెజేశ్వర రావు, బీజేపీ, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వసూల్ రాజాలు..!

- ఔషధ నియంత్రణ విభాగంలో పైసలతోనే పనులు
- కొత్త షాపులు, రెన్యువల్‌కు భారీ వసూళ్లు
- సూత్రధారులుగా తాత్కాలిక ఉద్యోగి మరో మెడికల్ షాప్ యజమాని

విశాలాంధ్ర - శ్రీకాకుళం: జిల్లా ఔషధ నియంత్రణ విభాగంలో వసూల్ రాజాల మాటే వేద వాక్కుగా ఉంటుందని వారి కనుచూపులతోనే కార్యాలయాన్ని శాసించే స్థాయికి చేరుకున్నారని మందుల షాపుల యజమానులు కొందరు వాపోతున్నారంటే వారి ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో ఊహించుకోవచ్చు. అధిక ధరలకు మందుల అమ్మకాలు, నాసిరకం మందుల విక్రయాలు, కౌంటర్ సేల్స్, ఇతర నిబంధనలు ఉల్లంఘనలు యదేచ్ఛగా జరుగుతున్నప్పటికీ వాటిని కనీస స్థాయిలో కూడా నియంత్రించలేని పరిస్థితులు ఏర్పడేందుకు వీరు ప్రధాన కారకులని తెలుస్తోంది. కార్యాలయంలో తాత్కాలిక ప్రాతిపాదికన పనిచేస్తున్న ఒక చిరుద్యోగి కార్యాలయంలో ఫైలు కదలాలంటే చేతులు తడపాల్సిందే అన్న నిబంధనను అనధికారికంగా అమలు చేస్తున్నట్లు వినికిడి. సాధారణంగా కొత్త మెడికల్ షాపు పెట్టాలంటే ప్రభుత్వపరమైన నిబంధన ప్రకారం రూ.3500 వరకు రుసుము చెల్లించాల్సి ఉంటుంది. అయితే ఈ తాత్కాలిక ఉద్యోగి ప్రభుత్వ రుసుము కాకుండా ఫార్మాలిటీస్ అని అందమైన పేరు చెప్పి కొత్త మెడికల్ షాపు ఏర్పాటుకు గాను రూ.30 వేల నుండి 50 వేల వరకు వసూలు చేస్తున్నట్లు దరఖాస్తుదారుడు వాపోతున్నారు. ఇప్పటికే ఏర్పాటైన షాపులు ఐదు సంవత్సరాలకు ఒకసారి తమ షాపులను రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుంది. ఆ సమయంలోను రూ.3,500 ప్రభుత్వ రుసుముతో పాటు అదనంగా భారీ ఎత్తున తాయిలాలు ఇవ్వనిదే రెన్యువల్ చేయడం లేదని మారుమూల ప్రాంతాలకు చెందిన మెడికల్ షాపుల నిర్వాహకులు గగ్గోలు పెడుతున్నారు. ఆపై చిన్న చిన్న ఫిర్యాదులు ఆరోపణలు వచ్చిన షాపులో నిర్వాహకులు కూడా వసూళ్లకు పాల్పడడంలో ఈ వ్యక్తి కీలకంగా వ్యవహరిస్తున్నట్లు సమాచారంగా ఉంది. ఔషధ నియంత్రణ విభాగం కార్యాలయ సిబ్బంది పాత్ర ఎంత అన్నది పక్కన పెడితే ఈ మొత్తం వ్యవహారం అంతా ఈ చిరుద్యోగి చేతులు మీదుగానే నడుస్తోంది. ఇటీవల ఈ ఉద్యోగికి ఇతర ప్రాంతానికి బదిలీ జరిగినప్పటికీ అనధికారికంగా మామూళ్ల వ్యవహారాలు చక్కబట్టేందుకు ఇక్కడే ఉంటూ వ్యవహారాలు నడుపుతున్నట్టు తెలుస్తోంది.

అన్నీ నేనే..!

ఇక పట్టణంలో బలగ ప్రాంతంలో గల ఒక మెడికల్ షాప్ యజమాని దశావతారాలు తనకు ఉన్నాయని అభినవ శ్రవణ కుమారుడి కథలు చెబుతూ ఔషధ నియంత్రణ విభాగంలోని ఒక ఉద్యోగి అనుచరుడిగా ఒక రకంగా చెప్పాలంటే దళారీగా వ్యవహరిస్తూ ఉదయం నుండి రాత్రి వరకు సదరు అధికారి వెనకే ఉంటూ ఆయన మంచి చెడులు చూసుకుంటాడట. అధికారికంగా సదరు అధికారి మాటకంటే ఈ దళారి మాటకే మెడికల్ షాపుల యజమానులు ఎక్కువ విలువను, ప్రాధాన్యతను ఇస్తున్నారంటే హవా ఏ స్థాయిలో నడుస్తోంది అన్నది ఊహించుకోవచ్చు. జిల్లా కేంద్రంలోనూ అలాగే రూరల్ ప్రాంతాల్లోనూ ఎక్కడ జరిగాయి అన్నది గుర్తించి ఆ మెడికల్ షాపులపై ఔషధ నియంత్రణ విభాగంలోని ఒక అధికారి దాడులు చేసిన సమయంలో ఈ దళారి అత్యంత కీలకంగా వ్యవహరించి హడావుడి చేయడం ఆపై సెటిల్‌మెంట్లు చేయడం పరిపాటిగా మారిందని విశ్వసనీయంగా తెలుస్తోంది. జిల్లా మెడికల్ షాపుల వర్తకుల సంఘం, పట్టణ మెడికల్ షాపుల వర్తక సంఘాలు కార్యవర్గాలు సైతం ఈ దళారిని చూస్తే హడలెత్తిపోతున్నారంటే ఈయన హవా, ఆగడాలు ఏ స్థాయిలో ఉన్నాయో అధికారులు ఇట్టే ఊహించుకోవచ్చు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగంతోపాటు ఉన్నతాధికారులు ఈ దళారి ఆగడాలకు అడ్డుకట్ట వేయనట్లయితే తాము వ్యాపారాలు నిజాయితీగా చేయలేని పరిస్థితులు ఏర్పడతాయని వర్తకులు కొందరు స్పష్టం చేస్తున్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకట రమణ గృహ నిర్బంధం

విశాలాంధ్ర-పలాస: ఆమదాలవలస సమీపంలోని వెన్నెలవలసలో నిర్మించ తలపెట్టిన థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిరసిస్తూ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరగబోయే ఛలో సరుబుజ్జిలి కార్యక్రమాన్ని అడ్డుకొనే భాగంలో సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకట రమణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొత్స సంతోష్ కుమార్‌లను మంగళవారం వేకువ జాము ఉదయం 5 గంటల ప్రాంతంలో అదుపులోకి తీసుకొని గృహ నిర్బంధం చేసారు. ఈ నిర్బంధాన్ని ప్రజా సంఘాలు ప్రకటనలో తీవ్రంగా ఖండించాయి. ఓ వైపు తుపాకీ పట్టుకొని పోరాటం చేసే వారిని చట్ట వ్యతిరేకమంటూ కాల్చి చంపుతున్నారని, ఇంకో వైపు చట్టబద్ధంగా, ప్రజాస్వామ్య యుతంగా పోరాటం చేస్తున్న పార్టీలను, ప్రశ్నిస్తున్న ప్రజలను ఉక్కుపాదంతో అణిచే ప్రయత్నం చేయడమేమిటని అభ్యుదయ రచయితల సంఘం (అరసం) జిల్లా ప్రధాన కార్యదర్శి చింతాడ కృష్ణారావు, ప్రజా సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యవర్గ సభ్యుడు పేడాడ కృష్ణారావులు ప్రకటనలో మండిపడ్డారు.

అక్రమ అరెస్టులను ఖండించిన ఎం.యుగంధర్, కె.శ్రీనివాస్

శ్రీకాకుళం టౌన్: పోలీసులను ఉపయోగించి ఉద్యమ కారులను అక్రమ అరెస్టులు చేయడం అన్యాయమని ఏఐవైఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎం.యుగంధర్, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.శ్రీనివాస్‌లు అన్నారు. సరుబుజ్జిలి, బూర్జ మండల ప్రాంతంలో ఉన్న వెన్నెల వలసలో నిర్మించ తలపెట్టిన థర్మల్ పవర్ ప్లాంట్‌ను నిరసిస్తూ థర్మల్ పవర్ ప్లాంట్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో జరగవలసిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకోవడం తగదని అన్నారు. నిరసన కార్యక్రమానికి వెళ్తున్న సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ, జిల్లా కార్యవర్గ సభ్యులు బి.సంతోష్, సిపిఎం నాయకులు సింహాచలం, ఈశ్వ రమ్మ, గిరిజన సంఘం నాయకులు నిమ్మక అప్పన్నను పోలీసులు గృహనిర్బంధం చేయడం ఏమిటని ప్రశ్నించారు. గిరిజన, దళిత గ్రామాల ప్రజల ప్రజాభిప్రాయ సేకరణ చేసి ముందుకు కొనసాగాలి కానీ దౌర్జన్యంగా పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని నిర్బంధ కాండలు వినియోగించడం సరైన పద్ధతి కాదన్నారు.

నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరు

- సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బొత్స సంతోష్

శ్రీకాకుళం: వ్యక్తులను, ఉద్యమకారులను నిర్బంధించడం ద్వారా ప్రజా ఉద్యమాలను ఎవరు ఆపలేరని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బొత్స సంతోష్ అన్నారు. సరుబుజ్జిలి మండలం, వెన్నెలవలస గ్రామం వద్ద నిర్మించనున్న థర్మల్ పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాటానికి గాను చలో సరుబుజ్జిలి కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లకుండా పోలీసులు సంతోష్‌ను మంగళవారం గృహనిర్బంధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అభిప్రాయాలతో సంబంధం లేకుండా థర్మల్ ప్రాజెక్టును నిర్మిస్తున్నారని అభిప్రాయపడ్డారు. ఈ ప్రాజెక్టు ఇక్కడ నిర్మించడం వల్ల గిరిజన కుటుంబాలు వలసలు పోవాల్సిన పరిస్థితులు ఏర్పడతాయని అదే సమయంలో వన్యప్రాణులకు తీరని హాని కలుగుతుందని ఆయన అన్నారు. ఇప్పటికైనా పాలకులు తమ విధానాలు మార్చుకోవాలని కోరారు.

బాధిత కుటుంబాలకు వైసీపీ నేతల పరామర్శలు

విశాలాంధ్ర- సోంపేట/ కంచిలి: కంచిలి మండలం ఎంపీపీ పైల దేవదాసు రెడ్డి తోపాటు పలువురు వైసీపీ నేతలు మంగళవారం పలు గ్రామాల్లో మృతిచెందిన వైసీపీ కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. బైరిపురం గ్రామంలో సీనియర్ నాయకులు గన్ని రమాకాంత,

సర్పంచ్ ఎండుగు అరుణ కుమారి తల్లి గన్ని ఉషారాణి ఇటీవల మృతి చెందడంతో ఆయా కుటుంబాలను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు కొనపల సురేష్, తలగాన తిరుపతిరావు, గణప సింహాచలం, వంకల దుర్యోధన, దుర్గాసి శివ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయల సమస్యలు పరిష్కరించాలి

- ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణ మూర్తి

విశాలాంధ్ర-ఆమదాలవలస/బూర్జ: ప్రభుత్వ కార్యక్రమాలను అమలు చేసే ఉద్యోగుల ప్రయోజనాలను సకాలంలో నెరవేర్చాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉందని ఏళ్ల తరబడి ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి రాకూడదని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి అన్నారు. బూర్జ మండలంలో ఓవీపేట, కేకేరాజపురం, గుత్తావిల్లి, పాలవలస, ఉప్పినవలస పాఠశాలలను మంగళవారం సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఓవీ పేటలో ఉపాధ్యాయులతో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ 60 నెలలకు ఒకసారి అమలు చేయాల్సిన వేతన సవరణను తుంగలో తొక్కుతున్నారని 11వ వేతన సవరణ ముగిసి 29 నెలలు గడిచినా ఇంత వరకూ 12వ వేతన సవరణ జాడ లేదన్నారు. ఐఆర్ ప్రస్తావం లేదని మూడు డిఏలు పెండింగ్లో పెట్టారని పదవీ విరమణ చేసిన తర్వాత తమకు రావలసిన ప్రయోజనాల కోసం ఏళ్ల తరబడి ఉద్యోగులు ఎదురుచూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు ఎస్.శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అదనపు గదుల పరిశీలన

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: జిల్లా కలెక్టర్ మంజూరు చేసిన మరమ్మతు పనులను సంబంధించి నూతన డిగ్రీ కళాశాల ప్రారంభానికి అవసరమైన అదనపు గదుల నిర్మాణానికి కావలసిన పరిస్థితులను

రాష్ట్ర విద్యాసంక్షేమ మౌలిక వసతుల డైరెక్టర్ పీ.ఎంజే.బాబు మంగళవారం పరిశీలించారు. పెద్దపాడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలను సందర్శించారు. పెద్దపాడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం కళాశాలను సందర్శించి, ఇందులో భాగంగా జిల్లా కోఆర్డినేటర్ వై యశోద లక్ష్మి, పాఠశాల/కళాశాల పిన్సిపల్ శ్రీనివాస్ దేవి, కళాశాలకు కావలసిన క్రీడ మైదానం, త్రాగునీరు సదుపాయం, సదుపాయం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ కిరణ్, కళాశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం

విశాలాంధ్ర - సంతబొమ్మాళి: సంతబొమ్మాళి మండలంలో యామలపేట జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, లక్ష్మణరావు, మురళీకృష్ణలను మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చేసిన సేవలను పాఠశాల అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్య కమిటీ చైర్మన్ గోవిందరావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుని కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం కపాసుకుద్ది గ్రామానికి చెందిన మత్స్యకారుడు వంక చంద్ర రావు గుజరాత్కు వసల వెళ్లి అక్కడ బోటులో వేటకు వెళ్లే సమయంలో పాలు మరిగించుకునేందుకు స్టవ్ వెలిగించగా పేలిపోవడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. ఆ కుటుంబాన్ని మంగళవారం

జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి, కళింగ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ లోళ్ల రాజేష్ మరామర్శించారు. ఆయన ఆరోగ్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆ కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు చీకటి కృష్ణయ్య, కిరణ్, వెంకట్, పి.రవీంద్ర వర్ధన్, డి.ఉమాపతి, బడే మాదవరావు, బడే గురుమూర్తి, బడే లోకేష్, బడే తిరుపతి, మైలిపల్లి పండ, గ్రామస్తులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-రణస్థలం: రైతు సంక్షేమ ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తుందని శ్రీకాకుళం జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ డి పృథ్వీ రాజ్ కుమార్ తెలిపారు. మంగళవారం మండలం రణస్థలం గ్రామం నందు రైతన్న మీ కోసం కార్యక్రమం అమలు జరుగుతున్న తీరు గురించి స్థానిక రైతులు, వ్యవసాయ అధికారులతో మాట్లాడి తెలుసుకున్నారు. రైతుల ఆదాయం పెంచేలా, వరి పంట నుండి ఇతర పంటల వైపు రైతులను ప్రోత్సాహించేలా వారికి అవగాహన కల్పించి

ప్రణాళికలు తయారు చేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. అనంతరం స్థానిక ధాన్యం సేకరణ కేంద్రంనందు ఏర్పాట్లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కిరణ్ కుమార్, రైతులు, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు, వ్యవసాయ అధికారి విజయ్ భాస్కర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌యూలో పరిపాలనా భవనం ప్రారంభం

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీలో సుమారు రూ.38 కోట్లతో అన్ని హంగులతో, ఆధునిక సౌకర్యాలతో నిర్మించిన డాక్టర్ ఎన్టీఆర్ పరిపాలనా భవనాన్ని బుధవారం ఉదయం 11 గంటలకు ప్రారంభించనున్నారు. రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ భవనాన్ని ప్రారంభించి అందుబాటులోకి తేనున్నారు. జీ ప్లస్ 4 సముదాయంగా నిర్మించిన ఈ నూతన భవనంలో స్నాతకోత్సవ, పెద్ద సెమినార్ హాల్లు రెండేసి వంతున, పాలకమండలి, సెనెట్ హాళ్ల, ఉన్నాయి. అలాగే వర్సిటీలో వీసీ, రిజిస్ట్రార్ కార్యాలయాలతో పాటు సీడీసీ, అకడమిక్ అఫైర్స్, ఎన్ఎస్ఎస్, ప్రిన్సిపాల్స్‌కు సంబంధించిన పాలనా విభాగాలు ఈ నూతన భవనంలోనికి మారనున్నాయి. అదే విధంగా ఎగ్జామ్స్ విభాగం, డీన్ల కార్యాలయాలు కూడా ఇందులోనే ఏర్పాట కానున్నాయి. ఈ సందర్భంగా వీసీ ప్రొఫెసర్ కేఆర్ రజని మాట్లాడుతూ వర్సిటీలో మరిన్ని అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన పీఎం ఉషా నిధుల నుంచి వర్సిటీలో పలు నూతన నిర్మాణాలు చేపడుతున్నామన్నారు.

తుఫాన్ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలి

మంత్రి అచ్చెన్నాయుడు



విశాలాంధ్ర - కోటబొమ్మాళి: దక్షిణ అండమాన్ సముద్రంలో కొనసాగుతున్న తీవ్ర అల్పపీడనం పశ్చిమ వాయుదిశగా కదులుతూ తీవ్ర వాయుగుండంగా మారనుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నా యుడు అన్నారు. ముందస్తు జాగ్రత చర్యలతో తక్షణం సన్నద్ధం కావాలని సూచించారు. బంగళాఖాతంలో నెలకొన్న అనుకూల పరిస్థితులు కారణంగా తుఫాన్ ప్రభావం రానున్న 48 గంటల్లో తీవ్రత పేరిగే అవకశాం ఉండడంతో రైతులు అప్రమత్తంగా ఉండాలని క్షేత్ర స్థాయిలో వ్యవసాయ శాఖ అధికారులు పర్యటించి రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రజలకు ఎప్పటికప్పుడు అలెర్టై చేయాలని నిర్దేశించారు. వ్యవసాయ పనులు ముమ్మరంగా కొనసాగు తున్నాయని, ఇటువంటి తరుణంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవలన్నారు. ముఖ్యంగా వరి పంట కోతలు కోసిన రైతులు పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. రైతులు ధాన్యాన్ని జాగ్రత్త చేసుకోవాలని, రైతాంగానికి ఉచితంగా టార్పలిన్ పట్టాలను ప్రభుత్వం తరపున సరఫరా చేస్తున్నామని అన్నారు. మత్స్యకారులు వేటకు వెళ్లరాదని వాతావణ శాఖ హెచ్చరిక జారీ చేసిందని, ఇప్పటికే చేపలు వెళ్లిన మత్స్యకారులు ఒడ్డుకు చేరుకోవాలన్నారు.

సేంద్రియ ఎరువులపై అవగాహన కల్పించండి

విశాలాంధ్ర-మెలియాపుట్టి: సేంద్రియ ఎరువుల వినియోగం పై ప్రజలకు, రైతులకు అవగాహన కల్పించాలని డీఎల్‌పీఓ ఐవి రమణ సిబ్బందికి సూచించారు. మెలియాపుట్టి మండలంలో గల పెద్ద లక్ష్మీపురం, గంగరాజుపురం తదితర గ్రామాలను సందర్శించి చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలని పరిశీలించారు. గ్రామాలలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలలో వర్మీ కంపోస్టు తయారీ చేసి, కేంద్రీయ ఎరువుల తయారీపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వాటిని రైతులకు, ప్రజలకు అమ్మకాలు జరిగేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బైపోతు ఉదయ్ కుమార్, కార్యదర్శి శివాజీ, సిబ్బంది తదితరులున్నారు.

27న శాసన సభ అంచనాల కమిటీ జిల్లాకు రాక

విశాలాంధ్ర-శ్రీకాకుళం: శాసన సభ అంచనాల కమిటీ ఈ నెల 27వ తేదీన జిల్లాకు రానున్నట్లు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 27వ తేదీన గురువారం మధ్యాహ్నం 3 గంటలకు రోడ్డు మార్గాన విజయనగరం నుండి బయలు దేరి శ్రీకూర్మాం చేరుకొని శ్రీకూర్మనాథ స్వామి దేవాలయాన్ని సందర్శిస్తారనీ, అనంతరం అక్కడ నుండి బయలుదేరి శ్రీకాకుళంలోని ప్రభుత్వ అతిథి గృహంలో రాత్రి బస చేస్తారు. 28వ తేదీ ఉదయం 8 గంటలకు శ్రీ సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని సందర్శిస్తారు. అనంతరం 10.30 గంటలకు కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, పాత జిల్లాకు సంబంధించి జిల్లా అధికారులు, ప్రస్తుత జిల్లా అధికారులతో 2019-20, 2020-21, 2021-22 ఆర్థిక సంవత్సరాలకు సంబంధించి అంచనాలను సమీక్షిస్తారన్నారు. అనంతరం రాత్రి 7.55 గంటలకు విజయవాడ బయలుదేరుతారనీ తెలిపారు.

పోటాపోటీగా కబడ్డీ పోటీలు

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావివలసలో కబడి బాయ్స్ అండ్ గర్ల్స్ జూనియర్ అండ్ సీనియర్ విభాగాల కబడ్డీ పోటీలు పోటా పోటీగా సాగాయి. ముందుగా మండల నాయకులు మరియు విద్యాశాఖ అధికారులు ఆటలను ప్రారంభించారు. ఈ పోటీలకు సుమారుగా 20 పాఠశాలల నుండి 550 మంది హాజరైనట్లు డివిజనల్ ఇంచార్జ్ బి నారాయణరావు తెలిపారు. ఈ మండల స్థాయి పోటీలలో గెలిచినవారు నియోజకవర్గ స్థాయిలో తలపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాలకృష్ణ, ఎంఈఓలు డి తులసిరావు, డి చిన్నారావు, మాజీ సర్పంచ్ జగదీశ్వరరావు, జనసేన సంయుక్త అధ్యక్షులు జనార్ధన రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణారావు మరియు మండల ఎంఎస్ఓ ఎం లక్ష్మణరావు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే కూటమి లక్ష్యం

ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

విశాలాంధ్ర - సారవకోట/ నరసన్నపేట: ప్రపంచానికి ఆహారాన్ని అందించే రైతును రాజును చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం నియోజకవర్గంలోని సారవకోట మండలం, బుడితి - లక్ష్మీపురం గ్రామంలో నిర్వహించిన రైతన్న.. మీకోసం కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను కూడా రైతు బిడ్డనే అని.. రైతు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసునని అన్నారు. అలాగే రాష్ట్రానికి బలం.. వ్యవసాయమేనని, రాష్ట్రంలోని కుటుంబ ప్రభుత్వం రైతుల సంక్షేమానికి కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ బగ్గు అర్చన, టిడిపి నాయకులు కత్తెర వెంకటరమణ, పిఎసిఎస్ అధ్యక్షులు సురవరపు తిరుపతిరావు, ఏఎంసీ చైర్మన్ తర్ర బలరాం, టిడిపి నాయకులు పట్టా ఉమామహేశ్వరరావు, పొదులాపు వేణుగోపాలరావు, పొన్నాన శంకర్రావు, పొదిలాపు కృష్ణ, తర్ర లచ్చుము, మెండ మురళి, నిక్కు జనార్దన్‌రావు, బోర ధనుంజయ్, సిమ్మ రామకృష్ణ, పిల్లా నందు కిషోర్, ఇసా నాగరాజు, తహశీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో మోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. పోలీస్ రాజ్యంలో ఉన్నామా..!

- పవర్ ప్లాంట్ ఉద్యమంపై ఇంత నిర్బంధమా..

- థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ వాబ యోగి

విశాలాంధ్ర - సరుబుజ్జిలి: థర్మల్ పవర్ ప్లాంట్ల వ్యతిరేకిస్తూ చలో సరబుజ్జిలి కార్యక్రమానికి పోలీసులు పర్మిషన్ ఇవ్వకుండా అడ్డుకోవడం సరికాదని వాబ యోగి మండిపడ్డారు. జిల్లాలో ప్రజా స్వామ్యయుతంగా పాలన నడుస్తుందా లేదా ఆమదాలవలస నియోజకవర్గంలో పోలీస్ పాలనా నడుస్తుందా అని ప్రశ్నించారు. ముందుగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు, న్యూ డెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి వంకల మాధవరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో థర్మల్ పవర్ ప్లాంట్ ఉద్యమాలు ఆపలేరని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శ్రీకాకుళం జిల్లాలో ఒకవైపున అణు విద్యుత్ ప్లాంట్, మరొక వైపున థర్మల్ ప్లాంట్, అక్కడ కార్గో ఎయిర్పోర్ట్ పేరుతో జిల్లాని ఎందుకు విధ్వంసం చేయడానికి పూనుకుంటున్నారని కేంద్ర మంత్రి, రాష్ట్ర మంత్రి, స్థానిక ఎమ్మెల్యేను వారు ప్రశ్నించారు. థర్మల్ పవర్ ప్లాంట్ పేరుతో ప్రజల భూముల్ని ఇండోసోల్ కంపెనీకి కట్ట బెట్టడమే అభివృద్ధా అని ప్రశ్నించారు. మంగళవారం వెన్నెలవలసలో థర్మల్ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ధర్నాకు పోలీసు అనుమతి ఇవ్వకపోవడన్ని నిరసిస్తూ నిరసన సభ నిర్వహించారు. ఈ సభలో పోరాట కమిటీ అధ్యక్షులు సురేష్ దొర, కార్యదర్శులు సింహాచలం, కోశాధికారి రవి, ఉపాధ్యక్షుడు మామిడి.కిరణ్ కుమార్, తదిత రులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం పౌరులకు కొన్ని హక్కులు ఇచ్చిందని, ప్రశ్నించే హక్కు, నిరసన తెలియజేసుకునే హక్కు ఇచ్చిందని, ఆ హక్కులను కాలరాస్తున్నారని ధ్వజమెత్తారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ బలవంతంగా ఆదివాసీల వద్ద, రైతుల వద్ద భూములను గుంజుకోవాలని చూస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ సభ్యులు సవర ఆదయ్య, సవర.లక్ష్మణ్, సవర. మిన్నరావు, సవర ధర్మారావు, సవర తోటయ్య, సవర కుర్మయ్య, సవర సింగయ్య, సవర ప్రభాసిని, సవర నర్సమ్మ, కల్లేపల్లి మోహన్ రావు, కల్లేపల్లి. సూర్యనారాయణ, పరితల. రవి, సవర బుడ్డు, తదితరులు పాల్గొన్నారు.

మన ఊరును మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర-కవిటి: మన ఊరును మనమే పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపీడీవో ఎల్.త్రినాథ్ అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో టీం-5 పై డ్వాక్రా సంఘాల సభ్యులకు, సీఆర్పీలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు తడి పొడి చెత్తపై అవగాహన కల్పించారు. వాటిని గ్రామాల్లోని చెత్త నుంచి సంపద కేంద్రానికి తరలించాలని, క్లీన్ అండ్ గ్రీన్పై గ్రామంలో మహిళలకు అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏవో కె. శ్రీనివాస రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో వై.వరప్రసాదరావు, పంచాయితీ కార్యదర్శులు, సీఆర్పీలు, వివోఏలు, స్వయంశక్తి సంఘాల మహిళలు పాల్గొన్నారు.

మహిళల పై హింసను నిర్మూలించాలి

టెక్కలి సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల

విశాలాంధ్ర-టెక్కలి: మహిళలు పై జరుగుతున్న హింసను నిర్మూలించాలని సీనియర్ సివిల్ జడ్జి బి. నిర్మల అన్నారు. మహిళల పై హింస నిర్మూలన కోసం అంతర్జాతీయ దినోత్సవ కార్యక్రమాన్ని మంగళవారం మండలంలోని స్థానిక మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో స్వయం శక్తి సంఘాల మహిళలుతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలను మానసికంగా, శారీరకంగా హింసించడం చటారీత్యా నేరమని అందుకు కఠిన శిక్షలు విధించబడతాయని హెచ్చరించారు. అలాగే గృహ హింస చట్టం, వరకట్న నిషేధిత చట్టం తదితర చట్టాలు గురించి ఈ సదస్సులో ఆమె వివరించారు. ఈ సదస్సులో టెక్కలి న్యాయవాదుల సంఘం అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్, టెక్కలి కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ న్యాయవాది డి.వి. వివేకానంద, టెక్కలి మండల మహిళా సమాఖ్య కార్యాలయ అధ్యక్షురాలు సనపల జయలక్ష్మి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఐతం రైజ్ ఇన్క్యుబేటర్ లోగో వెబ్‌సైట్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-టెక్కలి: మండలం లోని ఐతం ఇంజినీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఐతం రైజ్ ఇన్క్యుబేటర్ అధికారిక లోగో, వెబ్‌సైట్‌ను మంగళవారం ప్రత్యేక కార్యక్రమంలో ప్రముఖ ఎకో సిస్టమ్ అభివృద్ధి నిపుణుడు, తహబ్ మాజీ సీఈఓ డా. మహంకాళి శ్రీనివాసరావు (ఎంఎస్ఆర్) ఆవిష్కరించారని కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వివి నాగేశ్వరావు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా సాంకేతిక రంగంలో జరుగుతున్న వేగవంతమైన మార్పులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయడం, వారిని స్టార్టప్ ప్రపంచానికి అనుసంధానం చేయడం లక్ష్యంగా రైజ్ ఇన్క్యుబేటర్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు. ప్రొఫెసర్ నాగేశ్వరరావు వెల్లడిస్తూ ఈ ఇన్క్యుబేటర్ విద్యార్థులకు నూతన ఆవిష్కరణలు, పరిశోధన, నమూనా రూపకల్పన (ప్రోటోటైపింగ్), ప్రాజెక్ట్ అభివృద్ధి, స్టార్టప్ మార్గదర్శకత్వం వంటి అనేక అంశాలలో ప్రత్యక్ష మార్గనిర్దేశం అందించడానికి సమగ్ర వేదికగా ఉండనుందని తెలిపారు. పరిశ్రమ అధ్యాపక వేదికల సమన్వయం ద్వారా విద్యార్థులకు నిజ జీవిత సమస్యలను అర్థం చేసుకుని వాటికి సరైన పరిష్కారాలు కనుగొనే అవకాశాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు.ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం మొత్తం మూడు సాంకేతిక సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఆయన వివరించారు. అందులో భాగంగా ఆవిష్కర్ పేరుతో ఆవిష్కరణ అవగాహన సమావేశం స్టార్టప్ ఇంటరాక్షన్ మరియు వ్యాపార నమూనాల పై చర్చ వర్చ్యువల్ హ్యాకథాన్ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యం, అభ్యాసోపేత ఆలోచన శక్తి మరింత పెరుగుతుందని నిర్వాహకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ప్రధాన అతిథి డా. మహంకాళి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత యువతకు ఉన్న అపార ప్రతిభ, ఆవిష్కరణలపై ఆసక్తిని గుర్తించి, విద్యాసంస్థలు స్టార్టప్‌లకు మద్దతునందించే విధానాన్ని అవలంబించడం సమయానుకూలమని పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా స్టార్టప్ రంగానికి ఉన్న అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇన్క్యుబేటర్‌ల ద్వారా విద్యార్థులు పరిశ్రమ అవసరాలను అర్థం చేసుకుని వాటికి తగిన పరిష్కారాలను అభివృద్ధి చేయగలరని అన్నారు. ఈ కార్యక్రమంలో విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఉద్ధానం పల్లెల్లో విధ్వంసకర కార్గో ఎయిర్ పోర్ట్ ఉద్యమాలు

5వ రోజుకు చేరుకున్న నిరసనలు

విశాలాంధ్ర-మందస: ఉద్ధానంలో కార్గో ఎయిర్ పోర్ట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా ఉద్ధానం పల్లెల్లో నిరసన ఉద్యమాలు కొనసాగుతున్నాయి. తమ బాధలను పలాస ఆర్డిఓ కు వినతి పత్రం రూపంలో తెలుపుకునేందుకు వెళ్తున్న రైతులను పోలీసులు అడ్డుకుంటున్నారంటూ రైతులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. దీనిలో భాగంగా మంగళవారం మండలం బిడిమి గ్రామంలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక కమిటీ అధ్యక్షుడు కొమర వాసు ఆధ్వర్యంలో బాధిత రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ పలాస ఆర్.డి.ఓ కార్యాలయం దగ్గర మహాధర్నా చేసి గౌరవ నీయులైన ఆర్.డి.ఓ వెంకటేష్ కు పచ్చని ఉద్ధానం ప్రాంతంలో కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణం వద్దని వినతిపత్రం ఇస్తామంటే పోలీసులు నిర్బంధము విధించి రైతులకు కలిసే అవకాశం ఇవ్వలేనందుకు ఈ నెల 21 నుంచి 26 వరకు నల్ల బ్యాడ్జీలతో ప్రభుత్వంపై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.ప్రజాస్వామ్య బద్ధంగా జాతిపిత గాంధీజీ భావజాలంతో ప్రజా శాంతియుతంగా పోరాటం చేస్తున్న సరే మా మనోభావాలు దెబ్బతినే విధంగా చేస్తున్నారన్నారు.దీన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.ఇక నుంచి బాధిత రైతులు చేస్తున్న ప్రజా పోరాటంపై కూడా తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.రాజకీయ పార్టీలకు అతీతంగా గత సంవత్సరం కాలం నుంచి రాజ్యాంగ బద్ధంగా చేస్తున్న ఈ ప్రజా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. బాధిత రైతులు అనుమతి లేనిదే తమ భూముల్లో అడుగు పెట్టారదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దున్న హరికృష్ణ,తెప్పల గున్నయ్య, ఇరోతు కృష్ణా రావు,జుత్తు నారాయణ, జుత్తు కొటేష్, జుత్తు చంద్రమ్మ, గుంటు లోకనాధం, జుత్తు ధర్మరాజు, తిమ్మల రాములమ్మ, మెట్టూరి లక్ష్మీ మహిళలు యువకులు పాల్గొన్నారు...

20 కిలోల గంజాయిని పట్టుకున్న ఎస్సై

విశాలాంధ్ర - నరసన్నపేట: మండలంలోని వాడు మడపం టోల్గేట్ వద్ద మంగళవారం ఎస్సై, కె. శేఖర్ రావు తన సిబ్బందితో 20 కిలోల గంజాయిని పట్టుకున్నారు. స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎం. శ్రీనివాసరావు తెలిపిన వివరాల మేరకు కర్ణాటక రాష్ట్రం, మైసూరు జిల్లా, బండి మొహల్లాకు చెందిన పాత నేరస్తుడు, షేక్ రియాజ్ అహ్మద్ నుండి గంజాయి స్వాధీనం చేసినట్టు తెలిపారు. ఒడిస్సా రాష్ట్రం, బరంపురంకు చెందిన హిమాన్స్ శేఖర్ మాజ్ హి సాహూ అనే వ్యక్తి వద్ద లక్షల రూపాయలు చెల్లించి, 20 కిలోల గంజాయి కొనుగోలు చేసినట్లు తెలియజేశారు. ఈ గంజాయిని కర్ణాటక లోని హుబ్లీకి చెందిన ముజామిల్ అక్తర్, తౌషిహి అక్రమ్ కు ఇచ్చేందుకు ఒడిస్సా నుండి కర్ణాటక బయలుదేరిన షేక్ రియాజ్ అహ్మద్ మడపం టోల్గేట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా, ఎస్సై, కె. చంద్రశేఖర్ పట్టుకొని, అతని నుండి 20.860 కిలోల గంజాయిని, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నారు. గంజాయిని తరలిస్తున్న ఆహమ్మద్ ను అరెస్టు చేసి, ఎస్సై, శేఖర్ రావు కు పోలీసు సిబ్బందికి సి.ఐ, ఎం శ్రీనివాసరావు అభినందనలు తెలియజేశారు.

నేడే భారత రాజ్యాంగ దినోత్సవం

విశాలాంధ్ర-సరుబుజ్జిలి: భారత రాజ్యాంగాన్ని నవంబర్ 26, 1949న ఆమోదించిరు. భారత రాజ్యాంగాన్ని ఆమోదించిన జ్ఞాపకార్థం నవంబర్ 26ని భారతదేశంలో దక్షిణాది రాష్ట్రాలలో రాజ్యాంగ దినోత్సవంగాను, ఉత్తరాది రాష్ట్రాల్లో సంవిధాన్ దివస్‌అని జరుపుకుంటారు. ఈ రోజును జాతీయ న్యాయ దినోత్సవం అని కూడా పిలుస్తారు. రాజ్యాంగం యొక్క ప్రాముఖ్యత, దాని విలువలు మరియు రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురించి అవగాహన పెంచడం దీని లక్ష్యం. నవంబర్ 26, 1949 ఒక చారిత్రాత్మక సంఘటనను గుర్తుచేసుకుంటుంది. రాజ్యాంగంలో నిర్వచించబడిన వారి హక్కులు మరియు విధుల గురించి పౌరులకు కొన్ని చోట్ల ఈ ఉత్సవాలలో అవగాహన కల్పిస్తారు. ఈ సందర్భంలో డ్రాఫ్టింగ్ కమిటీ చైర్మన్ మరియు "భారత రాజ్యాంగ పితామహుడు" డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌ను గుర్తు చేసుకోవలిసిందే. అయినా రాతలు చట్టాలుగా మారి దాదాపు భారత దేశంలో సామాజిక వ్యత్యాసాలను, అంటరానితనం రూపు- మాపడానికి దోహదపడిందని చెప్పవచ్చు. పౌరులలో రాజ్యాంగ విలువలను ప్రోత్సహించడానికి ప్రభుత్వం 2015 లో రాజ్యాంగ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించింది.

డిమాండ్ ఉన్న పంటలు పండించాలి

విశాలాంధ్ర -కవిటి: వ్యవసాయంలో ప్రస్తుతం డిమాండ్ ఉన్న పంటలను పండించడం ద్వారా వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలని మండల ప్రతేకాధికారి ఏడీహెచ్. చంద్రశేఖర్ అన్నారు. ఈ మేరకు మంగళవారం బొరివంక, లండారిపుట్టుగ, ప్రగడపుట్టుగ, పీ.ఎం.పుట్టుగ, కరాపాడు,కోజ్జిరియాలో రైతన్న మీకోసం కార్యక్రమం నిర్వహించి ఇంటింటికి వెళ్లి పంటలు, రైతులకు అందించే పథకాలపై అవగాహన కల్పించారు.తక్కువ ఖర్చుతో అధిక ఆదాయం వచ్చే పంటలు వేసుకోవాలని, భూసార పరీక్షలకు అనుగుణంగా ఎరువుల వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో పి.శ్రీదేవి,టీడీపీ మండల అధ్యక్షులు పి.కృష్ణారావు,మాజీ ఎంపిటీసి బి. విజయకృష్ణ,గ్రామస్థాయి సర్వే టీంలు,రైతులు తేజేశ్వరరావు,మోహనరావు, ధనుంజయం, జయప్రకాష్,బల్లెడ చలం తదితరులు పాల్గొన్నారు.

భవిత పాఠశాలలో బాలికలకు ఆరోగ్య అవగాహన సదస్సు

విశాలాంధ్ర-ఆమదాలవలస: తపట్టణంలోని భవిత హై స్కూల్లో మంగళవారం కిషోర్ బాలికలకు ఆరోగ్యం పై అవగాహన సదస్సు జరిగింది. సదస్సులో శ్రీకాకుళానికి చెందిన డాక్టర్ అన్నేపుశశిధర్ ఆసుపత్రికి చెందిన వైద్యాధికారిని స్రవంతి పిల్లలకు ఆరోగ్యం పై అవగాహన కల్పించారు. యుక్త వయసు లో బాలికలకు వచ్చే వ్యాధులు, తీసుకోవలసిన జాగ్ర త్తల పై వివరించారు. అలాగే చేతులు శుభ్రపరచడం, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయ సిబ్బందికి బీపీ చెక్ చేశారు. కార్యక్ర మంలో పాఠశాల కరస్పాండెంట్ సువ్వారి మురళీధర్ రావు, హెచ్ఎం కే. వెంకటేశ్వరరావు, ఆసుపత్రి సిబ్బంది రమేష్, పాఠశాల సిబ్బంది, పెద్ద సంఖ్యలో బాలికలు పాల్గొన్నారు.

సరుబుజ్జిలి లో రైతన్న మీ కోసం

విశాలాంధ్ర -సరుబుజ్జిలి: ఆమదాలవలస శాసనసభ్యులు మరియు పి. యు. సి. చైర్మన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు రైతన్న మీ కోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సరుబుజ్జిలి మండలం, సరుబుజ్జిలి పంచాయితీలో పలువురు అధికారులు రైతుల వద్దకు వెళ్లి కూటమి ప్రభుత్వం అన్నదాతలకు చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రోణంకి ఆనందరావు సంక్షేమ ఫలాలు ఎలా పొందవచ్చు, ఏమేమి పథకాలు ఉన్నాయి, వాటి అర్హతలను వివరణగా వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల గోవింద రావు, మండల తెలుగు యువత అధ్యక్షులు ధవళ సింహాచలం, ఆమదాలవలస ఏ. ఎమ్. సి. డైరెక్టర్ ప్రతినిధి యండ రామారావు, కొమనబెల్లి రవికుమార్, మండల ఎస్. సి. సెల్ అధ్యక్షులు ఇళ్ళకుల ప్రభాకర్, యండ అన్నందొర, బి. శ్రీను, కూన రమణమూర్తి, జి. అనంత రావు, పైడి అప్పారావు, ధవళ సురేష్, మండ వెంకట్ మరియు సచివాలయం సిబ్బంది గ్రామస్తులు, రైతులు పాల్గున్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

శక్తి టీం అధికారులు

విశాలాంధ్ర-మందస: సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని శక్తి టీం అధికారున్నారు. మంగళవారం హరిపురం శాతవాహన జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బైరి సారంగపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సేవా శిబిరంలో భాగంగా ఆరవ రోజు సైబర్ నేరాలు మరియు మాదకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అపరిచిత లింకులను ఓపెన్ చేయవద్దని, అపరిచిత వ్యక్తులకు ఓటీపీలను చెప్పవద్దన్నారు. సైబర్ నేరానికి గురైన వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేసి పూర్తి సమాచారాన్ని అందించాలన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని, ఆన్లైన్ బెట్టింగులకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం మధ్యాహ్నం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో అవగాహన ర్యాలీ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏఓ బి.శివ, ఎన్ఎస్ఎస్ పిఓ ఎన్.రామ కుమార్, శక్తి టీం ఇన్చార్జి ఏఎస్ఐ బైరాగి, ధనలక్ష్మి, పిసి కె.తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బాలీవుడ్ ధర్మేంద్ర మృతి తీరని లోటు



విశాలాంధ్ర-టెక్కలి: భారతీయ సిని ప్రేక్షకులు గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ప్రముఖ బాలీవుడ్ కథానాయకుడు ధర్మేంద్ర మృతి సేనిపరిశ్రముకి తీరని లోటుని టెక్కలి సుదర్శన్ హాల్ యజమాని సత్తారు వెంకటరమణ, మేనేజర్ బాల, జానీ,మరియు సిబ్బంది తమ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ దశాబ్దాల పాటు తన అద్భుతమైన నటనతో ప్రేక్షకులను అలరించారని, భారతీయ సినీ చరిత్రలో ఒక మహోన్నత వ్యక్తిగా యువ నటీనటులలో ఎంతో స్ఫూర్తిని నింపారని, తన అత్యుత్తమ నటనతో ఎంతోమంది ప్రేక్షకుల హృదయాలలో స్థానం సంపాదించుకున్నారన్నారు. తాను పోషించిన ప్రతి పాత్రకు ప్రాణం పోసారని, భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా ఆయన నటించిన చిత్రాల ద్వారా ఎప్పటికీ మన మధ్య ఉంటారని అన్నారు. ఆయన కుటుంబానికి ఆ భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ఈ సందర్భంగా సుదర్శన్ హాల్ యజమాని సత్తారు వెంకటరమణ కోరారు.

పెండిరగ్ బిల్లులు చెల్లించాలి

సర్వసభ్య సమావేశంలో అధికారులను అడిన సభ్యులు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: గత ప్రభుత్వ హయాంలో ఇల్లు నిర్మించుకున్న లబ్ధిదారులకు సంగం బిల్లులు పడి మిగిలినవి పెండిరగులో ఉన్నాయని వారిని లబ్ధిదారులకు అందించాలని మంగళవారం మండల పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీపీ రోణంకి ఉమామల్లేశ్వరరావు ఆధ్వర్యంలో ఎండీవో కె. ఫణీంద్రకుమార్ నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో సభ్యులు అధికారులు అడిగారు. ప్రస్తుత ఓటర్ లిస్టుల్లో కుటుంబసభ్యులు పేర్లు వరుస క్రమంగా లేవని వాటిని సరిచేయాలని, శ్రీపురం కూరగాయల మార్కెట్ వద్ద శితలగిడ్డంగి నిర్మాంచాలని రెవెన్యూ అధికారులు ప్రసాదరావును ఎంపీటీసీ బొడ్డు అప్పన్న కోరారు. ఉపాధిహామీ వేతన దారులు తప్పని సరిగా ఈకెవైె చేయించుకోవాలని, ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరు కావాలంటే వారికి తప్పని సరిగా జాబు కార్డు తీసుకోవాలని ఉపాధిహామీ ఏపీవో జి. హరిప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజారామక్రిష్ణ, పీఏసీఎస్అధ్యక్షురాలు వెలమల కామేశ్వరరావు, సభ్యులు హేమసుందరరాజు, బి. దివాకర్, పి. వెంకటరావు, మండల పరిషత్ కార్యాలయ ఏవో నారాయణరావు, అన్నిశాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అభివృద్ధే ఎమ్మెల్యే ఎం జి ఆర్ ధ్యేయం

చొర్లంగి మాజీ ఎంపీటీసీ సభ్యులు తాత మురళీధర్



విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం: నియోజకవర్గం ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం లో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందా రావు అహర్నశలు కృషి చేస్తున్నారని మండలం లోని చొర్లంగి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు, ప్రస్తుతం అంబావిల్లి నీటి సంఘం ఉపాధ్యక్షులు తాత మురళి దర్ మంగళవారం విశాలాంధ్ర ప్రతి నిది శ్రీనివాస్ తో అన్నారు ఈసందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యులు తాత మురళి దర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఆశీస్సులతో ఓ సి రిజర్వేషన్ వస్తే స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేస్తానని లేకుంటే మా కూటమి అభ్యర్థులకు స్థానిక సంస్థ ఎన్నికల్లో వెన్నుదన్ను గా ఉండి గెలిపించు కుంటామని 2006 లో ఎంపీటీసీ గా గెలిచానని అప్పుడు గొట్ట గ్రామం నుండి మన్మాన్ గూడ గిరిజనగ్రామం నకు కోటి రూపాయలు తో రోడ్డు ను అప్పటి రాష్ట్ర మంత్రి శత్రుచర్ల విజయరామరాజు ఆశీస్సులు తో వేయించానని తుంగతంపర కొలని లో సీసీ రోడ్లు డ్రైనేజీ లు ను 50 లక్షలు రూపాయలు తో ఎంపీటీసీ నిధులు తో వేయించానని చొర్లంగి కి ఒక అంగన్వాడీ భవనం స్కూల్ బిల్డింగ్ లు నా ఎంపీటీసీ హయాంలో నిర్మించడం జరిగిందని అన్నారు. పాత పట్నం ఎమ్మెల్యే ఎం జి ఆర్ సహకారం తో పల్లె పండగ 1 లోభాగంగా 23 లక్షలు తో చొర్లంగి గ్రామ స్మశానవాటిక రోడ్డు ను వేయించామని పల్లె పండగ 2లో భాగంగా మన్ మాన్ గూడ కు 11 లక్షలు రూపాయలతో అంగన్వాడీ వాడి భవనం. సవరచొర్లంగి కి 7 లక్షలతో నూతన అంగన్వాడీ వాడి భవనం. తుంగతాంపర, గొట్ట. చొర్లంగి పంచాయతీలకు సుమారుగా 1.కోటి 40 లక్షలు రూపాయలు తో సీసీ రోడ్లు ను వీధి కాలువ లు ను వేయించనున్నామని మాజీ ఎంపీటీసీ మురళీధర్ వెల్లడించారు.

కూటమి పాలనలో రైతులకు అగ్రతాంబూలం

విశాలాంధ్ర -వజ్రపుకొత్తూరు: కూటమి ప్రభుత్వ పాలనలో రైతులకు అగ్రతాంబూలం అందుతుందని పలాస ఎమ్మెల్యే గౌతు శీరీషా అన్నారు.మంగళవారం చిన్న డోకులపాడు గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లో వంశధార నీరు శివారు ప్రాంత రైతులకు అందించామన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లో రైతు ఖాతాలో ప్రభుత్వం సొమ్ము జమచేస్తుందని తెలిపారు.అధికారులు ప్రతి రైతు ఇంటికి వెళ్లి రైతులకు అందిస్తున్న ప్రభుత్వ పథకాలు తెలియజేస్తారని అన్నారు.ప్రతీ రైతు అవకాశాలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంబటి రామకృష్ణ,పి విఠల్ వజ్రపుకొత్తూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షులు కణితి సురేష్ చౌదరి, పలాస వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్మెన్ మల్లా శ్రీనివాసరావు, టిడిపి మండల అధ్యక్షుడు సూరాడ మోహనరావు లాండ గిరి,రెయ్య బాలకృష్ణ, దుష్యంత్ తహసీల్దార్ సీతారామయ్య, ఎంపిడిఓ రమేష్ నాయుడు,మండల వ్యవసాయాధికారి బి ధనజయ్,పశు వైద్యాధికారి మెట్ట పాపారావు, ఉద్యానవన శాఖ అధికారి శంకర్ దాస్ ఏఎంసి వైస్ చైర్మన్ చంద్రకళ కూటమి నాయకులు శశి భూషణ్, జె జె రావు, మువ్వల పూర్ణ ,కె వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆరికివలస లో విద్యార్థుల కు దుప్పట్లు పంపిణి

విశాలాంధ్ర-సంతబొమ్మాళి:మండలం లోని ఆరికివలస ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కు మంగళవారం దుప్పట్లు పంపిణి చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లఖినాన వెంకటరమణ తల్లి లఖినాన సరస్వతమ్మ జ్ఞాపకార్థంగా 30 మంది విద్యార్థులకు దుప్పట్లు ను మండల విద్యాశాఖఅధికారి జలుమూరు చిన్నవాడు చేతులు మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గున్న దండాసి పొన్నాడ రామారావు, పంగ మురళి, ఉపాధ్యాయులు హరిప్రియ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు పరిశీలించిన ఆర్డీవో ఎం కృష్ణమూర్తి

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక భవాని నగర్ లో రహదారులు, డ్రైనేజ్ పనులు మరియు సుదర్శన థియేటర్ నుంచి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం మీదుగా రామదాసు పేట, కంద్ర వీధుల రహదారిని విస్తీరించేందుకు 40 అడుగుల సిసి రహదారిను మంగళవారం రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం కృష్ణమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనులలో నాణ్యత మరియు వేగవంతం చేయాలని అన్నారు. సిబ్బందికి పలు సూచనలు తెలిపారు. అక్కడ స్థానిక ప్రజలతో మాట్లాడుతూ సమస్యలను తెలుసుకొని త్వరలోనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అనంతరం డిఈ సుధాకర్ మాట్లాడుతూ ఇప్పటికీ సుమారు 14 లక్షల నిధులు ఉన్నాయని, అదనంగా మరో 20 లక్షలు నిధులకు ప్రతిపాదనలు పంపిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్యం, ఎంపీడీవో రేణుక, గ్రామపంచాయతీ ఈవో వెంకట శ్రీనివాసరావు, ఇంజనీరింగ్ అధికారి ఎస్ లక్ష్మణ్ నాయుడు, విలేజ్ సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయితీ సిబ్బంది, బూత్ ఇంచార్జ్ కోరాడ రాంప్రసాద్, సీనియర్ టిడిపి నాయకులు టిఎస్ఎన్ రమణ, సుదర్శనరావు మోనింగి కృష్ణారావు సిద్దయ్య, స్థానిక మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ధైర్యంగా ముందడుగు వేస్తే సమాజంలో మార్పు సాధ్యం

విశాలాంధ్ర-మందస: మహిళలు తమ పట్ల జరిగే ఆకృత్యాలను ధైర్యంగా ఎదిరించి, చట్టపరమైన రక్షణను వినియోగించుకోవాలని 6వ అదనపు జిల్లా జడ్జి కిషోర్ బాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం, మందస వెలుగు శాఖ కార్యాలయంలో నిర్వహించిన న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన ప్రసంగించారు. అంతర్జాతీయ మహిళా ఆకృత్య నివారణ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చట్టాలు మహిళలకు భద్రతనిచ్చే బలమైన ఆయుధాలని, ప్రతి మహిళా తన హక్కులను తెలుసుకొని న్యాయ సహాయం పొందాలని సూచించారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలు ఎదుర్కొంటున్న వివిధ రకాల హింసలను ధైర్యం, విద్య, అవగాహనతో ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. సీనియర్ న్యాయవాది ఎర్రగుంట్ల కృష్ణమోహన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సోంపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మద్దు సర్వేశ్వరరావు, గుంట పున్నయ్య, శ్రీనివాసరావు, వెలుగు సిబ్బంది శోభా, శారద, నీరజ, నాగమణి, గాయత్రి, కిశోర్, ఐసీడీఎస్ సిబ్బంది రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో దివ్యాంగుడు మృతి

విశాలాంధ్ర-మందస: మందస మండలం విజిపురం గ్రామానికి చెందిన దివ్యాంగుడు ఎర్ర సింహాచలం(43) రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. మంగళవారం ఉదయం తన మూడు చక్రాల వాహనంపై ఇంటి నుండి బయలుదేరి జాతీయ రహదారిలో వెళ్తుండగా ప్రమాదవశాత్తు స్కూటీ వాల్తప్పండంతో తీవ్ర గాయాల పాలయ్యాడు. వెంటనే 108 అంబులెన్స్ లో హరిపురం ఆసుపత్రికి తరలించగా తలకు బలమైన గాయాలు కావడంతో రక్తస్రావం జరిగి మృతి చెందాడు. ఈ సంఘటనపై మందు షాపు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు మాణిక్యపురం విద్యార్థులు

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంమాణిక్యపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు అండర్ -17 (ఎస్జిఎఫ్) బేస్ బాల్ బాయ్స్ అండ్ గర్ల్స్ క్రీడా పోటీలకు రాష్ట్ర స్థాయి కి 6గురు విద్యార్థులు ఎంపిక అయినట్లు హెచ్ఎం మజ్జి. వైకుంఠరావు తెలిపారు. ఈ సందర్భంగా క్రీడా పోటీలకు ఎంపికైన విద్యార్థులు 10వ తరగతి చదువుతున్న జయశ్రీ దోలాయ్, జీతా నాయక్, పత్రి వాసుదేవ్,యలమంచి కార్తీక్, కరిష్మా కుమారి సాహు,9వ తరగతి చదువుతున్న కాళిదాసు సాహు ఎంపిక అయినట్లు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులకు అభినందించారు. ఈనెల 27 నుండి 29వ తేదీ వరకు నంద్యాల జిల్లాలో ఆళ్లగడ్డలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో క్రీడాకారులు మరింతగా రాణించి జాతీయ స్థాయిలో సత్తా చాటాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు, వ్యాయామ ఉపాధ్యాయులు రవికుమార్ మహంతి,ఎమ్. తోటారావు లకు గ్రామస్తులు అభినందించి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మూల స్తంభంవ్యవసాయం

కూరాకుల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, దామోదర

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయమే మూల స్తంభమని పొందర, కూరాకుల కార్పోరేషన్ రాష్ట్ర చైర్మన్, దామోదర నరసింహులు అన్నారు. మంగళవారం మండలంలోని పెద్ద బొరిగివలస గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఇంటికి వెళ్లి, రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ హయాంలోనే రైతులకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, తంగి తారకేశ్వరరావు, పల్లి సీతాపతి, ఇట్రాజు సంతోష్, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప స్వాముల మండల దీక్ష

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలంలోని అయ్యప్ప స్వాముల మాలాధారణ భక్తులు మండల దీక్షను ఘనంగా నిర్వహించారు. సాంప్రదాయం 41 రోజుల పాటు దీక్షలో ఉండి స్వామివారి కొండకు వెళ్లే ముందు కవిటిలో శ్రీ చింతామణి తల్లి ఆశీస్సులు తీసుకుని వెళుతుంటారు. అదే విధంగా మంగళ వారం జ్ఞానానంద గురుస్వామి,రాజు గురుస్వామి, ఉమామహేశ్వర రావు గురుస్వాముల ఆధ్వర్యంలో ఆలయం వద్ద భజన కార్యక్రమం నిర్వహించి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో అయ్యప్ప స్వాములు

ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగంగా జరగాలి

- జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పకడ్బందీగా, పారదర్శకంగా, వేగంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ అధికారులను ఆదేశించారు. ఈ మేరకు కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా, మండల స్థాయి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన సమీక్ష నిర్వహించారు. ధాన్యం కొనుగోలుపై మాట్లాడుతూ, కొన్ని ప్రాంతాలలో ప్రక్రియ మందకొడిగా ఉండటం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా జలుమూరులో కనీసం ఒక్క ట్రక్ షీట్, ఎఫ్‌టీఓ (ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్) కూడా జెనరేట్ కాకపోవడంపై ఆయన ఆరా తీశారు. పీఏసీఎస్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల) పరిధిలో ధాన్యం సేకరణ డల్‌గా ఉందని, తక్షణమే పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. రెండు రోజుల తర్వాత కూడా పనితీరు మెరుగుపడకపోతే సదరు కొనుగోలు కేంద్రాలన్ని రద్దు చేయడానికి వెనుకాడబోమని ఆయన స్పష్టం చేశారు. అనంతరం వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల అమలులో ప్రజా సానుకూల దృక్పథం విషయంలో ర్యాంకులు మెరుగుపరచుకోవాలని జాయింట్ కలెక్టర్ అధికారులకు సూచించారు. 'అన్న క్యాంటీన్'ల పనితీరులో ప్రస్తుతం 18వ ర్యాంకులో ఉన్నామని, దీనిని మెరుగుపరుచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. భోజనాల నాణ్యత, పరిసరాల పరిశుభ్రత, ప్లేట్‌ల హైజీనిక్ ప్రమాణాలు, సమయపాలన విషయంలో నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆయన అధికారులను ఆదేశించారు. అలాగే, ఆర్టీసీ విభాగం 8వ ర్యాంకు నుండి నెంబర్ 1

స్థానానికి చేరుకునేలా అధికారులు కృషి చేయాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ యోజన అమలులో రాష్ట్రంలో జిల్లా 5వ స్థానంలో ఉన్నప్పటికీ, సరుబుజ్జిలి వంటి ప్రాంతాలు వెనుకబడి ఉండటంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన తెలియజేశారు. చివరగా, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వస్తున్న ఫిర్యాదులను అధికారులు నాణ్యతతో పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ విషయంలో ఏ విధమైన పొరపాట్లను సహించేది లేదన్నారు. పంచాయతీ రాజ్, డీఆర్‌డీఏ, డ్వామా, డీఈఓ, రూరల్ ఎస్‌ఐ వంటి శాఖలలో ఫిర్యాదుల పరిష్కారంలో నాణ్యత లేదని, ఎండార్స్‌మెంట్ అప్‌లోడ్ చేయడం లేదని ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్లక్ష్యం వహించిన అధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. జిల్లాలో పారిశుధ్యం విషయంలో అధికారులు మరింత సీరియస్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఈ సమీక్షా సమావేశంలో ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

మొంథా తుఫాన్ సరుకులు ఎప్పుడు పంపిణీ చేస్తారు...?

సర్వసభ్య సమావేశంలో అధికారులను నిలదీసిన సర్పంచులు, ఎంపీటీసీలు

విశాలాంధ్ర - సంతబొమ్మాలి: మొంథా తుఫాన్ వెళ్లిపోయి సుమారు నెలరోజులు కావస్తున్న సముద్ర తీర ప్రాంతాల్లో ఉన్న మత్స్యకార గ్రామాలకు వచ్చిన బియ్యం, ఉల్లిపాయలు, బంగాళదుంపలు ఎందుకు పంపిణీ చేయలేదని ఇంకా ఎప్పుడు చేస్తారని మత్స్యశాఖ ఫిషరీస్ డెవలప్మెంట్ ఆఫీసర్ ధర్మరాజు పాత్రోను సర్పంచ్‌లు, ఎంపీటీసీలు నిలదీశారు. సంతబొమ్మాలి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అప్పారావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. మత్స్య శాఖపై జరిగిన చర్చలో మత్స్యశాఖ ఎంపీడీఓపై ప్రశ్నల వర్షం కురిపించారు. తుఫాన్ సమయంలో వచ్చిన ఉల్లిపాయలు, బంగాళదుంపలు కుళ్లిపోయాయని కనీసం పందులు కూడా తినవని ఎంపీపీ రాజేశ్వరి, జగన్నాధపురం పంచాయతీ సర్పంచ్ జోగి రాములమ్మ, మేఘవరం ఎంపీటీసీ సూరాడ రాజారావు, లెక్కవలస ఎంపీటీసీ చింతల రాజులు, సర్పంచ్ శ్రీరంగం వీరస్వామి తదితరులు మండిపడ్డారు. వచ్చిన సరుకులను ఇంతవరకు పంపిణీ చేయకుండా జాప్యం ఎందుకు చేస్తున్నారని మండిపడ్డారు. తుఫాన్ సమయంలో అనర్హులైన మత్స్యకారులకు డబ్బులు ఇచ్చారంటూ జగన్నాధపురం సర్పంచ్ రాములమ్మ మండిపడ్డారు. ఎంపీటీసీలకు గౌరవం వేతనం ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని దీనిపై ఎంపీడీవో సమాధానం చెప్పాలని సభ్యులు కోరారు. దీనిపై ఎంపీడీవో జయంతి ప్రసాద్ మాట్లాడుతూ గౌరవ వేతనం సంబంధించి బడ్జెట్ ను అప్లై చేయడం జరిగిందని సమాధానం ఇచ్చారు. అప్లోడ్ చేస్తే ఎక్కడ ఆగిపోయావో చెప్పాలని సభ్యులు కోరారు. దీనిపై న్యాయ పోరాటం చేస్తామని ఎంపీటీసీ సభ్యులు తెలియజేశారు. కోటపాడు పంచాయతీలో రాజకీయ కక్షతో పొజ్ పింఛన్లు ఆపుతున్నారని కోటపాడు పంచాయతీ సర్పంచ్ కోత ఇందిర సభ దృష్టికి తెచ్చారు. ఉమీలాడ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు కుళ్ళిన గుడ్లను పంపిణీ చేస్తున్నారని, మా మనుగడకే అరవై కుళ్ళిన గుడ్లు ఇచ్చారని ఎంపీపీ మేరుగ రాజేశ్వరి అన్నారు. దీనిపై చర్యలు చేపట్టాలని ఐసిడిఎస్

అధికారులను ఆదేశించారు. అర్హులైన లబ్ధిదారులు ఈనెల 30వ తేదీ లోపు గ్రామీణ ఆవాస్ యోజన పథకం కింద ఇళ్ల కోసం అప్లై చేసుకోవాలని గృహ నిర్మాణశాఖ అధికారులు కోరారు. సీతానగరంలో తాగునీటి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించాలని నౌపడ సర్పంచ్ పి.బృందాదేవిరవికుమార్ కోరారు. నౌపడ పంచాయితీకి రెండు కోట్ల 20 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులు మంజూరైనట్లు సర్పంచ్‌కు తెలియజేయ కపోవడంపై స్థానిక సర్పంచ్ పి.బృందాదేవి రవికుమార్ మండిపడ్డారు. సర్పంచ్ లేకుండానే తీర్మానాలు తీసుకున్నారని, టిడిపి నాయకులు చేతకానితనం వల్ల అభివృద్ధి పనులు చేయలేక చేతులు ఎత్తేసారని మండిపడ్డారు. గ్రామ సభ అనేది సర్పంచ్ ఆధ్వర్యంలో జరగాలని, అలాంటిది అధికార పార్టీ నాయకులు ఎప్పుడు చెప్తే అప్పుడు గ్రామ సభ నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. టిడిపి నాయకులు చేసే ఏ పనికి అడ్డు చెప్పలేదని, గ్రామాభివృద్ధికి కట్టుబడి ఉన్నానని తెలియజేశారు. పిఎసిఎస్ ఆధ్వర్యంలో వ్యవసాయ రుణాలు మంజూరు చేస్తామని మండల పిఎసిఎస్ చైర్మన్ కుశెట్టి కాంతారావు అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పోందల తులసమ్మ, తాసిల్దార్ హేమ సుందర్ రావు, ఎంపీడీవో పి.జయంతి ప్రసాద్, ఎంఈఓ చిన్నవాడు, ఎంపీడీవో కార్యాలయం పార్వతీశం తదితరులు ఉన్నారు.

కూటమి ప్రభుత్వంలో రైతే రాజు

పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస/మందస: రాష్ట్రంలో రైతును రాజుగా మార్చాలన్నదే కూటమి ప్రభుత్వం లక్ష్యం అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మందస మండలం అంబుగాం,పలాస మండలం గురుదాసుపురంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయం మెలకువలు నేర్చుకోవాలని,లాభసాటి వ్యవసాయ పద్ధతిలో రైతులు ముందుకు వెళ్లాలని సూచించారు.వ్యవసాయంలో సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ ప్రోత్సాహకాలు ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ వజ్జ బాబూరావు మాట్లాడుతూ రైతులు ఆధునిక వ్యవసాయం వైపు దృష్టి సారించి అధిక దిగుబడులను రైతులు పొందాలని ఆకాంక్షించారు. వ్యవసాయంలో లాభసాటి పద్ధతిలో రైతులు ముందుకు వెళ్లాలని కోరారు.అనంతరం ప్రతి రైతు ఇంటికి వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో యూనిట్ కన్వీనర్స్ పుచ్చ భాస్కరరావు, కుత్తుమ్ ప్రకాశరావు, తెలుగుయువత అధ్యక్షులు కిక్కర ఢిల్లీరావు, గ్రామపార్టీ అధ్యక్షులు మల్లెన శ్రీను, కార్యదర్శి శంకర్, సీనియర్ నాయకులు గోరకల దాసు, బైనపల్లి లోకనాథం, రేయ్య తిరుపతి, సాలిన ప్రవీణ్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కళింగ కార్పొరేషన్ అధ్యక్షునికి ఘన సత్కారం

విశాలాంధ్ర-కవిటి: ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ అధ్యక్షులు ఆరంగి మురళీకి మంగళవారం కవిటి మండలం కొత్తపుట్టుగలోని తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్సీ నర్తు రామారావు,మాజీ ఎంపీపీ నర్తు చామంతి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నర్తు రామారావు మాట్లాడుతూ ఉద్దానంలో కొబ్బరి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వంతో పోరాటం చేసి రైతులకు న్యాయం చేసే విధంగా పోరాటం చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాజపు అప్పన్న, సూరంగి నర్సింగరావు బబ్బోజీ ఈశ్వర్ రావు, కనపల శేఖర్, అరవింద్ భార్గవ నాయుడు,వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

బల్లిపుట్టుగలో...: కవిటి మండలం బల్లిపుట్టుగ జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ సాయిరాజ్ స్వగృహంలో రాష్ట్ర కాలింగ అనుబంధ విభాగం అధ్యక్షులుగా నియమితులైన ఆరంగి మురళికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ పిరియా విజయ వైసిపి నాయకులు సాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో వైసిపి రాష్ట్ర పంచాయితీ రాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ పూడి నీలాచలం,రాష్ట్ర అగ్రికల్చర్ విభాగం జాయింట్ సెక్రటరీ బెందాళం జయప్రకాష్,రాష్ట్ర న్యాయ విభాగం జాయింట్ కార్యదర్శి దుప్పల చలపతి రావు,బెందాళం శ్రీరాంప్రసాద్,పిరియా కృష్ణా రావు,మాజీ ఎంపీపీ పిన్నింటి తిలక్, జేఏసీ కన్వీనర్ జల్లు యుగంధర్, పైడి పట్టాభి, బూత్ కమిటీ అధ్యక్షులు ఎన్ని అశోక్, పిరియా ఆనంద్, సనపల కృష్ణారావు, పొందల ఢిల్లీ, వజ్జ ప్రసాదరావు, వజ్జ ప్రసాద్, పిరియా వైకుంఠరావు, పుల్లట ప్రసాద్, పిన్నింటి ప్రభాకర్, సనపల ఈశ్వర్ రావు, కీర్తిరావు పాల్గొన్నారు.

ఆపస్ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర - కవిటి: ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) కవిటి మండల నూతన కార్యవర్గాన్ని మంగళవారం కవిటిలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు జిల్లా ప్రధాన కార్యదర్శి కీలు సోమేశ్వరరావు ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షునిగా భగవాన్ బెహరా,ప్రధాన కార్యదర్శిగా దుద్ది శరత్ బాబు, ఉపాధ్యక్షులుగా గిరిధర్ ప్రధాన్, తులసి ప్రధాన్, ఆర్థిక కార్యదర్శిగా బొత్స కోటేశ్వరరావు, కార్యదర్శులుగా ఐ.పాపారావు, బి.వంశీకృష్ణ, సయ్యద్ హాజీ,

మండల గౌరవ అధ్యక్షులుగా ఆనింగి నాగేశ్వరరావులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిఆర్సిని తక్షణమే ప్రకటించాలని, అంతవరకు ఐఆర్ నైనా (30శాతం) ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వారు తెలిపారు.

బొగిడియా పుట్టుగలో వైభవంగా జలయాత్ర

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం బొగిడియా పుట్టుగ గ్రామంలో నూతనంగా నిర్మించిన నిమ్మశుని ఆలయం పునః ప్రతిష్ట మరియు మండపం ప్రతిష్ట కార్యక్రమం సందర్భంగా మంగళవారం జలయాత్రను వైభవంగా నిర్వహించారు. ఇద్దివానిపాలెంలో సముద్ర తీరంకు మహిళలు చేరుకుని అక్కడ వేద పండితులు పూజలు చేసి ఆ పవిత్ర జలాలను కలశాలతో తీసుకువచ్చి మండపాన్ని శుద్ధి చేసి ఇంటి ముందు కుంబాలుగా ఉంచి పూజలు చేశారు. బుధవారం ప్రతిష్ట కార్యక్రమంను నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటి సభ్యులు తెలిపారు.